# బంధు విరోధం

"అమ్మా నాన్నా ఇవాళ మెయిల్లో వస్తారు కాబోలు" అన్నది శశిరేఖ తాంబూలం అందిస్తూ.

"ఆఁ... అలాగే రాశారుగా?" అన్నాడు సుబ్బారావు.

"రాశారు" అన్నది శశిరేఖ చేతులు దులుపుకుంటూ.

"ఇంతకీ అసలు విషయం తేలలేదుగా?" అన్నాడు సుబ్బారావు నోటిలోని ఆకులు సరిచేసుకుంటూ.

"ఏమిటదీ?"

"పిల్లాడికి పేరేం పెట్టడమూ? అని."

శశిరేఖ చిన్నగా నవ్వింది. "అది ఓ పెద్ద ప్రశ్నా?" అన్నది.

"సరే... నా పెళ్ళికి నేనూ రావాలా అన్నట్లుంది... అసలు పేరేం పెట్టాలో తేలకుండా బారసాల ఏమిటి?"

"జరిగిన బారసాలలన్నీ పేర్లు పెట్టకుండానే జరిగాయా?"

"భేష్! చదువుకున్నదాని వనిపించుకున్నావ్!"

శశిరేఖ ముఖం మరికొంచెం ఎర్రబడింది. తన చదువు విషయం సుబ్బారావు ఎప్పుడూ హేళన చేస్తూనే ఉంటాడు.

"పోనీ మీరు చదువుకున్నారుగా! మీరు చెప్పండి" అన్నది శశిరేఖ కొంచెం ఎత్తిపొడుపుగా.

"అదిగో... కోపం వచ్చింది... కాని చంద్రకాంతి ఎర్రనౌతుందా?" అన్నాడు సుబ్బారావు.

శశిరేఖ చిన్నగా నవ్వుతూ, "ఊఁ... పేరునిబట్టే చంద్రకాంతి వస్తుంది కాబోలు... తెలివితేటలు!" అన్నది.

"నా కళ్లు పెట్టుకు చూడూ!"

"చిన్న పిల్లాడల్లే..."

"చిన్న పిల్లాళ్ళకి వెన్నెలా, అమ్మాయిలూ ఏం తెలుస్తాయో!"

"ఇంక చాలించండి బాబూ!"

"అది సరే కాని, నీ పేరు మీవాళ్లు చాలా ఆలోచించి పెట్టారుగా!"

"మీకో నమస్కారం స్వామీ... పేర్ల గొడవలు వదిలేస్తారా?"

"అరే! పేర్లలోనే అంతా ఉంది. రేపు మనకి కావాల్సింది అదే... ఇంతకీ మన అబ్బాయి పేరు..."

"మీరు ఆలోచించి పెట్టుకోండి. దానికి నన్నడిగేదేమిటి?"

"బాగుంది... నిన్ను కాక మరెవరి నడగడం?... కార్యేషు దాసీ కరణేషు మంత్రీ.. అననే అన్నారు"

"అంటే అననీండి. కాని నన్నేమీ అడగకండి"

"ఏం?"

"నాకొద్దు బాబూ ఆ నిష్ఠూరం" అంటూ శశిరేఖ లేచింది పోడానికి.

చెయ్యిపట్టుకుని ఆమెని కూర్చోబెడుతూ, "నిష్ఠూరం?... ఏంటది?" అన్నాడు సుబ్బారావు.

"నేను చెప్పినట్లు మరేదో చేసేశారనీ, దానిమూలంగా తమకీర్తి కేదో అపకారం జరిగిందనీ అందరూ అనుకోడానికి, నాకెందుకిది?" అంది శశిరేఖ బలవంతాన కూర్చుంటూ.

శ్రీ ఇచ్ఛాపురపు
జగన్నాధరావు

"నీమాటలు నాకు బోధపడడం లేదు శశీ!" అన్నాడు కొంచెం ఆశ్చర్యంగా, బాధగా, సుబ్బారావు.

అతని ముఖంలోని భావాలని చూసి కొంచెం బాధగా శశి, "మీరు మరీ అమాయకులు... ఏం తెలీదు" అన్నది.

"చెప్పు శశీ!... మనవాడి పేరు మనం పెట్టుకోడానికి పైవాళ్ళ నిష్ఠూరం ఏమిటి?"

"అది కాదండీ... మీ నాన్న పేరు పెట్టుకోవాలని మీ అమ్మ అనుకుంటారు... మా నాన్న పేరు అని ఆయన అనుకుంటారు. ఇంక వెంకట్రాజు తాతయ్యా, సుదర్శనం మామయ్యా, రంగారావు మామయ్యా, వాళ్ల ఆస్తులు కలుపుకుంటాంకదా, వాళ్ళ పేర్లెందుకు పెట్టుకోకపోవాలి? అనుకుంటారు."

"నువ్వేం అనుకుంటావు?"

"నేను ఏమీ అనుకోను. వాడు బ్రతికి బాగుండాలి కాని ఏ పేరైతేనేం?... కాని, నిష్ఠూరం రాకుండా ఉంటే చాలునని..."

"ఇంత తతంగం ఉందా శశీ!"

"ఆఁ...... అతురాలా ఉందండీ. ఎవరి పేరు పెట్టుకుంటే వాళ్ళని గౌరవించినట్లు గదా! అందుకని ప్రతీవాళ్ళూ తమ పేరే పెట్టుకోవాలని అనుకుంటూంటారు. అందులో మనలా కలిసే ఆస్తులూ అవీ ఉంటే ఇంక చెప్పుకోనక్కర్లేదు!"

"నిజమే శశీ... ఇవన్నీ నేను ఆలోచించలేదు. నామకరణం అంటే వెనకాల ఇన్ని ముళ్లు ఉంటాయని నేను కలగనలేదు"

"పాపం! మీకేం తెల్సును!"

"అయితే, వీళ్ళందరిలో ఎవరో ఒకరి పేరు పెట్టక తప్పదన్నమాట!" అన్నాడు సుబ్బారావు.

"ఊఁ... మీరేం అనుకున్నారు?"

"నేను - ప్రకాశరావు పేరు పెట్టుకోవాలని అనుకున్నాను శశీ!"

"ప్రకాశరావు!"

"ఔను శశీ..... వాడింకా అక్కడే, నాకోసం బాధ పడుతున్నాడు. ఆ రాత్రి డ్యూటీ నాది పడింది. తప్పకుండా ఎనిమీ పాట్రల్ కంటాక్ట్ చేస్తానని తెలుసును. నేను తిరిగి వెనక్కి వస్తానన్న ధైర్యం లేక ఆలోచిస్తూంటే—"

"ఔను - చెప్పారు."

"మరోసారి చెప్పనీ శశీ... వాడప్పుడు ఏం చేశాడో తెలుసునా? నా బదులు తను డ్యూటీ వేయించుకున్నాడు. కొద్ది మైళ్ళ దూరంలో ఎనిమీ బ్లాస్టూ, ఆ కాంతి, మెరుపులలాగా, నా రాబోయే తుఫానుకి సూచనల్లాగా కనిపించసాగాయ్...

"వద్దన్నాను. బలవంతంగా పోయాను. నన్ను రూమ్‌లో ఉంచి తాళంవేసి వెళ్ళిపోయాడు. ఆ క్షణంలో వాడి త్యాగం నాకళ్ళకి కట్టినట్లు కనిపిస్తూంటుంది. నాది ఒక్క ప్రాణం తమ్ముడూ! తెగించి వచ్చాను. వెళ్తాను' అని చెప్పి వెళ్ళేడు. పాపం మరికొద్ది గంటలలో ప్రిజనర్ అయాడు!

"ఎలా మరిచేది శశీ? నా జీవితం వాడి భిక్ష. ఆరాత్రి నేను బయటికి వెళ్లి ఉంటే."

వారిస్తూ శశిరేఖ... "ఔను" అన్నది.

"ఈమాత్రం కృతజ్ఞత చూపకపోతే నాకు మనశ్శాంతి ఉండదు శశీ. ఏమననీ.. నేను అలా చెసితీరుతాను."

నిశ్శబ్దంగా శశి బయటికి వెళ్లిపోయింది.

* * *

"ఏమమ్మాయ్! కులాసాగా ఉన్నావా?"

శశిరేఖ తండ్రీ తల్లీ అనుకున్నట్లు మెయిల్లోనే వచ్చారు. వాళ్ళకి శశిరేఖ ఒక్కర్తే కూతురు. ఆయన ఇంకా రిటైరు కాకపోడాన్న అప్పుడూ అప్పుడూ వొచ్చి చూసిపోతూంటారు.

"ఆఁ... బాగానే ఉన్నాం నాన్నా.."

"అత నేడీ ?"

"ఊళ్లోకి వెళ్ళారల్లే ఉంది...వస్తారు."

అంతదాకా అన్నీ బాగానే ఉన్నాయ్. అప్పుడు తల్లి నెమ్మదిగా అసలు విషయం కదుపుతూ: "నాన్న పేరు మార్చకుండా పెట్టిస్తున్నావా ?" అన్నది.

శశిరేఖ ఒక్కసారి తెల్లబోయింది; ఇంత త్వరగా ఈ ప్రశ్న వస్తుందని ఆమె అనుకో లేదు. తల్లి ఆమె ముఖలక్షణాలని గ్రహించ లేదు కాబోలు; సాగించింది;

"మామమాత్రం ఎవరున్నారే ? కడుపు చల్లగా వాడి పేరున ఆయనని జ్ఞాపకం ఉంచుకో..."

"దాంతో వేరే చెప్పాలిటే ?" అని సర్దాడు తండ్రి.

"అవును లెండి."

శశిరేఖ ఏమీ సమాధానం ఇవ్వలేదు. ఆ మౌనం అనంగీకారంగా ఆమె చూపింది; అర్ధాంగీకారంగా వాళ్ళు తీసుకున్నారు.

ఒకటో ముల్లు గుచ్చుకున్నది.

మర్నాటికి మిగిలిన బంధువు లందరూ వచ్చారు. ఇల్లంతా సందడిగా ఉన్నది.

ఉదయం సుబ్బారావుని పక్కకి పిలిచి, రంగారావు అన్నాడు: "చూడూ; అబ్బాయి నా పేరు నిలబెడతాడు కనుక వాడి పేర ఓ ఎడ్యుకేషన్ ఎండోమెంటు కడదా మను కుంటున్నాను. ఏ కంపెనీలో తీసిస్తా మంటావు!" అని.

"ఆ మాట తరువాత ఆలోచిద్దాం లెండి" అన్నాడు సుబ్బారావు, అవతల నిశ్చయానికి ఆశ్చర్యపడుతూ.

"అదేమన్న మాటోయ్! ఎవరిధర్మం వాళ్ళు నిర్వర్తించాలి; మనం ఒకరి కొకరు కావలసినవాళ్ళంగా !" అని అన్నాడు.

అతని దగ్గరనించి తప్పించుకొనేసరికి తలప్రాణం తోకకివచ్చింది సుబ్బారావుకి. నిజమే – తనకితను కావల్సినవాడు; అభి మానం ఉంది; కాని, ఈ పేరంటం బల వంతం ఏమిటి?

అలా ఆలోచిస్తూనే గది బయటికి వచ్చే సరికి దగ్గుకుంటూ వచ్చి వెంకట్రామ తాతయ్య, "ఇలారా అబ్బాయ్; నీతో కొంచెం మాటలాడాలి" అన్నాడు.

ఆ ఆడబోయే మాటలేవో సుబ్బారావుకి ముందే తెలుసు; కాని, ఆయనని కాదనే ధైర్యం అతనికి లేదు. వెనకాలనే వెళ్లాడు.

"చూడు సుబ్బారావూ...సాంప్రదాయం కాదంటారా ఎవళ్లైనా ?" అన్నాడు తాతయ్య చెట్టుకి ఆనుకుని నిలువబడుతూ.

"ఎందుకు కాదంటారు తాతా !" అన్నాడు సుబ్బారావు; మరోమాట అన డానికి వీలులేక.

"ఔనౌను...నాకు తెలుసు...నువ్వు



"బాబుగారు—సరిగా నాలుగుసంవత్సరాల క్రిందట ఒక దావా పెద్దది గెల్చుకున్నారు కాదూ ?"

చాలా బుద్ధిమంతుడివి...చిన్నప్పటినించీ నీసంగతే వేరు. అందరిలా కాదు..."

తాతయ్య దగ్గాడు. సుబ్బారావు పడ బోయే పిడుగుకోసం కాసుక్కూర్చు న్నాడు.

"చూడూ.. వంశంలో పది కాలాలు బాగున్నవాళ్ళు, పెద్దవాళ్ళని చూసి వాళ్ల పేరు పెట్టుకోవడమూ, వాళ్ళ మాట విన డమూ పూర్వంనించీ వచ్చిన సాంప్రదాయం ...నువ్వు కాదనవనుకో...అయినా పెద్ద వాళ్ళు చెప్పాల్సిన విధి..."

సుబ్బారావు మాట్లాడలేదు. నెమ్మదిగా వెను దిరిగి ఇంటిలోకి వెళ్ళిపోయాడు— తోటలో కూర్చున్న తాత దగ్గు వింటూనే.

# బంధు విరోధం

ఒక్కొక్కరి కోరిక - తమ పేరు కొడుక్కి పెట్టుకోమని - అతనికి ఒక్కొక్క తాడు లాగా మెడకి బిగుసుకుంటూన్నది.

అయినా పేరులో ఏమున్నది?

ఆ ప్రశ్నని తానే ఎదుర్కోలేకపోయాడు సుబ్బారావు. ఏముందని తాను ప్రకాశరావు పేరు పెట్టుకుందా మనుకున్నాడు? అదొక కృతజ్ఞతా విధానం... పెద్దవాళ్ళ ఉద్దేశంలో అంతే.

ఏ పేరు పెట్టినా బంధువు లందరితోనూ విరోధం వచ్చేలా ఉంది......ఎంతమంది పేర్లు కలిపి పెట్టినా, తన మిత్రుడి మాట ఏమిటి? అతనిని మరిచిపోవడం ఎలాగ?

బహుశా ఈ బారసాల తరవాత ఏళ్ళందరికీ తనమీద కోపం వస్తుంది......బంధు విరోధం. ఎందు కొచ్చిన రభస?

ఇస్సురంటూ తల చేతిలో పెట్టుకున్నాడు సుబ్బారావు. శశిరేఖ అక్కడికొస్తూ, "ఎందుకండీ! అలా ఉన్నారు?" అన్నది.

"ఏముంది. పేరు! పేరు—పేరు!!" అన్నాడు సుబ్బారావు.

శశిరేఖ చిన్నగా నవ్వింది..."'నా పేరు' అనండి" అన్నది.

"నేను నవ్వలేను శశీ! తల తిరుగుతోంది" అన్నాడు సుబ్బారావు.

"ఏం అక్కర్లేదు......నిర్విచారంగా కూర్చోండి" అన్నది శశి.

"ఔను......నిర్విచారం!" అన్నాడు సుబ్బారావు వ్యంగ్యంగా.

"కాదండీ - నిజంగానే. అంతా సూరిపోతుందిగా! చూస్తూ కూర్చోండి" అన్నది.

"ఎలాగ?" అన్నాడు సుబ్బారావు ఆశగా.

"తెలుస్తుందిగా..."

ఇంతట్లో శశిరేఖని తల్లి పిలుస్తూ వచ్చింది. బలవంతంగానైనా ఆమె ఉద్దేశం తెలుసుకుందామనుకున్న సుబ్బారావుకి అది సాధ్యం కాలేదు.

* * *

"నమస్కారమండి!"

సుబ్బారావు తలయెత్తి చూశాడు. కొంచెం మాసిన గడ్డమూ, ఎర్రటికన్నులూ, ఎవరబ్బా?

"ఎవర్రోయ్?"

ఠీవిగా అడిగాడు రంగారావు.

"నేను జ్యోతిష విద్వాంసుణ్ని..కేరళం నుంచి వచ్చాను" అన్నాడూ ఆగంతుకుడు.

"అలాగా?"



ఒకరోజునఒకానొకన్యాయస్థానానికి అతిపొట్టివాడొకడు వచ్చాడు. అతని వెనకాలే ఆరడుగుల ఎత్తు, అందుకు తగ్గలావు వున్న ఒకామె కోర్టు హాలులోకి వచ్చింది.

జడ్జిగారు ఆపొట్టి మనిషిని అడిగాడు "ఆవిడ నీ భార్యయేనా?" అని. ముద్దాయి 'అవున'న్నాడు.

"ఆవిడను నువ్వు కొట్టినట్లు ఒప్పుకొంటున్నావా? లేదా?" అని జడ్జిగారు అడిగారు.

"ఒప్పుకొంటున్నా న"ని ముద్దాయి సమాధానం యిచ్చాడు.

జడ్జిగారు, ముద్దాయికి ఏభైరూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించి దంపతులిద్దరూ కోర్టుదాటి వెళ్లాక, బెంచిగుమాస్తా జడ్జిగారిని అడిగాడు "పాపం! ఆపొట్టాయన పెళ్లాన్ని కొట్టినందుకు అంత జరిమానా వేశారేం?" అని.

"ఎబ్బే! అతడు పెళ్లాన్ని కొట్టినందుకు కాదు; కొట్టానని కోర్టులో దబాయించినందుకు అంత జరిమానా వేశాను. అంతే!" అన్నాడు జడ్జి.

"చిత్రం."

ఆగంతుకుడు అరుగుమీద కూర్చుని గంభీరంగా రంగారావు కళ్లలోకి చూశాడు. ఆ చూపుకి, ఊర్ధ్వకాయుడూ, గంభీరుడూ అయిన రంగారావుకూడా చలించినట్లయింది.

తరువాత అతను చిరునవ్వు నవ్వాడు.

"బాబుగారు - సరీగా నాలుగు సంవత్సరాల క్రిందట ఒక దావా పెద్దది గెల్చుకున్నారు...కాదూ?" అన్నాడు జ్యోతిష్కుడు.

"అవును"

రంగారావు చాలా ఆశ్చర్యపడ్డాడు. స్వతహాగా అతనికి జ్యోతిషంలో నమ్మకం హెచ్చు; అందరికి అంతే. కాని, ఈ ఆగంతుకుడు క్రమంగా అతని పుట్టుపూర్వోత్తరాలూ అవీ తు, చ, తప్పక చెప్పేసరికి అతని ఆశ్చర్యానికి మేరలేకపోయింది.

"భవిష్యత్తు ఏమైనా చెప్తావా?" అన్నాడు రంగారావు.

ఆగంతుకుడు చిరునవ్వు నవ్వాడు.

"ఇలా ప్రక్కకి దయచెయ్యండి..." అన్నాడు.

కొద్ది నిముషాలయ్యాక రంగారావూ, జ్యోతిష్కుడూ తిరిగివచ్చారు. రంగారావు ముఖం కొంచెం పాలిపోయి ఉంది. కాని, ఆలోచనలో గంభీరంగానే ఉంది.

"ఇదిగో నీపారితోషికం...చాలా ఉపకారం చేశావు" అంటూ రంగారావు అయిదు రూపాయిలనోటు ఒకటి అతనిచేతికి ఇవ్వబోయాడు. కాని జ్యోతిష్కుడు అతనికి నమస్కరిస్తూ, "ఒక్క అర్ధరూపాయి; అంతకన్న ముట్టను" అన్నాడు.

అందరూ విస్తుపోయారు. వెంకట్రాజు తాతయ్య త్వరగా తన చెయ్యి అందించి, "నా చెయ్యిచూడూ!" అన్నాడు.

ఆరోజంతా జ్యోతిష్కునితో గడిచిపోయింది అక్కడి అందరికీ. సుబ్బారావుకి మాత్రం ఏమీ తోచలేదు. శశి అతనికి కనపడనూలేదు.

"నక్షత్రనామ్నా..."

పురోహితుడు చెప్పిన ప్రకారమూ రాశాడు సుబ్బారావు. ఆ నిముషం దగ్గరకు వస్తూన్న కొద్దీ అతని చెయ్యి వణుకుతూంది. తాను ప్రకాశరావు పేరు కొడుక్కి పెట్టక తప్పదు; బహుశా అందరూ కోపంగా బయటికి నడవకా తప్పదు...

"మాసనామ్నా......"

మరికొంచెం దగ్గరికి వచ్చాడు...వచ్చే కొద్దిక్షణాలలో ఈ బంధువులతో - వాళ్లలోని పెద్దలతో తనకి దెబ్బలాట... తప్పదు. ప్రతీవాడూ తనపేరు పెట్టుకుంటారనే ఆశతో ఎదురు చూస్తున్నారు...వీళ్లందరికీ...

"వ్యావహారిక నామ్నా......"

తృళ్లిపడ్డాడు సుబ్బారావు. ఆక్షణం వచ్చేసింది. పోనీ...ఏమైనా సరే...... మిత్రుడ్ని ఎలా మరిచిపోవడం? ఆరాత్రి... దూరంగా ఎనిమీ ఫైర్...తన డ్యూటీ... ప్రకాశరావు...

"ప్రకాశరావు"

గొణిగాడు సుబ్బారావు. అతనికి చెమట పోసింది. అనేశాడు. మరి జరగనీ అనుకున్నాడు.

ముమ్మాటూ ప్రకాశరావు పేరు రాశాడు. తన కొడుక్కి ఆ పేరు పెట్టుకున్నాడు. చాలు. ఏం జరిగినా జరగనీ.

అందరూ ఆశీర్వచనానికి అక్షతలు వేశారు. ఎవ్వరూ బయటికి పోలేదు...అతనికి కొంచెం ఆశ్చర్యం వేసింది.

* * *

అందరూ వెళ్ళిపోయారు సాయంత్రానికి. ఆశ్చర్యం ఏమిటంటే, ఎవ్వరూ నిష్ఠూరం వెయ్యలేదు. తిరిగి ఆ విషయమే స్పృశించలేదు. ఎంతో ఆనందంగా వెళ్ళిపోయారు!

ఇంక సుబ్బారావు ఈ అవ్యక్త కారణాన్ని తెలిసికోకుండా ఉండలేకపోయాడు. ఇందులో ఏదో తప్పుగా జరిగి ఉండాలి...ఏమిటది?

శశిని అడిగాడు.

"ఎందుకూ? అంతా సవ్యంగా జరిగిందిగా?" అన్నది శశి.

"ఆఁ...కాని, ఎలాగ? అని"

"ఏమో!"

"ఛట్...చంపక, చెప్పు."

అతను భరించలేని ఆశ్చర్యంతో బాధపడుతున్నాడు. శశిరేఖకే జాలివేసింది.

"అందరూ తమ పేరు మనవాడికి పెట్టుకోడానికి భయపడ్డారు" అన్నది.

"ఏం??"

"జ్యోతిష్కుడు ఒక్కొక్కళ్ళకీ ఏం చెప్పేడంటే, మీ మనవడికి మీ పేరు పెడితే - మీకు ఆ కీడు తగులుతుందీ; ప్రాణభయం" అని...

"అరె! ఎందుకలా..."

"తెలివి!...ఆ జ్యోతిష్కు డెవళ్ళంటారూ?"

"ఎవరూ?"

"మా పెత్తల్లి కొడుకు..నాటకం ఏక్టరు."

"నాటకం ఆడించావన్నమాట..."

"ఆఁ...బంధువిరోధం రాకుండా..."

ఇంతట్లో భారసాలకి రాలేని ఓ తాతయ్య వచ్చిపడ్డాడు. అతను వీళ్లందరూ వెళ్ళిన రైల్లో దిగిఉంటాడు.

"రా తాతయ్యా!" అంటూ ఆహ్వానించారు.

"వస్తాగానీ, నేను మీకేం అపకారం చేశానా?"

"అపకారం?"

"ఆఁ...వాడికి నాపేరెట్టారటగా?... అహఁ...నాప్రాణంపోతే మీకేం మిగిలిందిరా? నాకు తెలీకుండా...ఒరే... ఎంతవాళ్లురా!"

తెల్లబోయాడు సుబ్బారావు. గోల చేసి చేసి పచ్చి మంచినీళ్లు ముట్టకుండా తిరిగి వెళ్ళాడు.

సుబ్బారావు శశివైపు ప్రశ్నగా చూశాడు. ఆమె తల దించుకుని బయటికి నడిచింది.

'ఒక్క తాతయ్యకన్న చాలామంది తాతయ్యలు ఎక్కువగా?' అనుకుంటూ సుబ్బారావూ లోనికి నడిచాడు. ★

అబలసుధ

స్త్రీల కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ. కాళ్ల లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత. మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి. పి. రు. 1/-

ఇండియన్ మెడికల్ హౌస్,

లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2

ఒక గంటలో యౌవ్వనము

కామస్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము ఇచ్చుటలో పోటి లేనిది నిరాశచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము ఇచ్చును. రు. 2-8-0.

మదన మంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

విజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కు రోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడు

నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి

దాంపత్య రహస్యము

తెలుగుభాష

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము. ఫోటోలతో 254 పుటలు పుస్తకం. వెల: రు. 2-0-0 పోస్టుఖర్చులు ప్రత్యేకం. S. చంద్రభాను & కో 27 వీటు, జి టి. మద్రాసు.